# సాక్షి

తెలంగాణ ప్రభుత్వం

## మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ,

జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ, నిజామాబాదు.

**పత్రికా ప్రకటన**

తేది: 06.07.2026

నిజామాబాదు జిల్లాలోని మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్ధుల శాఖ, పరిధిలో గల (5) ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్, అంగన్ వాడి సహాయకురాళ్ళ (ST ఏరియా) పోస్టులు భర్తీ చేయడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారము మొదటి విడత నియామకమునకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులను కోరనైనది.

ఖాళీలు, విద్యార్హత మరియు రిజర్వేషన్‌లకు సంబంధించిన పూర్తి వివరములు **wdcw.tg.nic.in** వెబ్ సైట్‌నందు పొందగలరు.దరఖాస్తు ఫారాలు తీసుకొను తేది: 08.07.2026, దరఖాస్తు ఫారాల చివరి తేది: 23.07.2026. **విద్యార్హతలు:** అంగన్ వాడి టీచర్ పోస్టుకు ఇంటర్ లేదా 12 వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.అంగన్ వాడి సహాయకురాళ్ళ పోస్టునకు ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు అందుబాటులో లేని ఎడల పదోవ తరగతి అభ్యర్థులను పరిగణలోనికి తీసుకొనబడును. **వయస్సు:** తేది: 01.07.2026 నాటికి 18 సంవత్సరములు నిండి 35 సంవత్సరముల లోపు ఉండవలెను. **స్థానికత:** అభ్యర్థులు సంబంధిత అంగన్ వాడి కేంద్ర పరిధి లోని (Municipal Areas నందు Ward/Division) (Rural Areas స్థానిక గ్రామ పంచాయతి) నివాసులై ఉండవలెను (నివాస ధృవీకరణ పత్రము సంబంధిత తహసీల్దార్ గారిచే ధృవీకరించబడి ఉండవలెను. **ఎంపిక విధానము:** ఇంటర్ మార్కుల మెరిట్ 70 మార్కులు. **ప్రత్యేక కేటగిరీలు:** (వితంతువులు-5 మార్కులు, అనాధలు (As per JJ act 2015)- 10 మార్కులు, దివ్యాంగులు-5 మార్కులు. జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ-10 మార్కులు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి వారి ఒరిజినల్ ధృవ పత్రములను సంబంధిత ఐ.సి.డి.ఎస్. కార్యాలయాలలో 27.07.2026 నుండి 05.08.2026 వరకు అన్ని కార్యాలయ పనివేళల్లో ఒరిజినల్ ధృవ పత్రాలను పరిశీలనకు సమర్పించవలెను. లేని ఎడల వారి దరఖాస్తులు పరిగణలోనికి తీసుకొనబడవు. ఈ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు పరచటానికి గాని, మార్పులు చేయడానికి గాని ఈ దిగువ సంతకం దారుకు పూర్తి అధికారం కలదు. (జిల్లా కలెక్టర్, నిజామాబాదు గారి అనుమతితో ఈ ప్రకటన జారీ చేయనైనది).

సం/- కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, నిజామాబాదు

DIPR RO No.5668-PP/CL/Advt/2026-27, Dt. 07.07.2026

08/07/2026 | Telangana Main | Page : 5
Source : https://epaper.sakshi.com/